


# విజయ ఇంజినీరింగ్ కళాశాలలో పైథాన్‌పై మూడు రోజుల వర్క్‌షాప్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

విజయ ఇంజినీరింగ్ కళాశాలలో టీ ఏ ఎస్ కే నమోదు చేసుకున్న ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం మూడు రోజుల టెక్నికల్ వర్క్‌షాప్ ఆన్ పైథాన్ ప్రోగ్రామింగ్ విజయ వంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని టీ ఏ ఎస్ కే ఆధ్వర్యంలో, సీనియర్ టెక్నికల్ ట్రైనర్ శ్రీ ఎం.డి. జాఫర్ పాషా శిక్షణ అందించారు. ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులకు పైతాన్ ప్రోగ్రామ్మింగ్ ఎస్సెన్సియల్స్ పై సమగ్ర శిక్షణ అందించారు. ముఖ్యంగా, పైథాన్ ప్రోగ్రామింగ్ యొక్క ప్రాథమిక సూత్రాలు, కోడింగ్ విధానాలు, లాజికల్ థింకింగ్, సమస్యల పరిష్కార పద్ధతులు, ప్రోగ్రామింగ్‌లో అవసరమైన మౌలిక నైపుణ్యాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు సాంకేతికంగా మరింత బలోపేతం కావడంతోపాటు, భవిష్యత్‌లో ఉన్నత సాంకేతిక విద్య మరియు ఉపాధి అవకా శాలకు అవసరమైన పునాది జ్ఞానాన్ని పొందారు. ఈ కార్యక్ర మాన్ని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఆయేషా తారున్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ, “ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను కూడా అలవర్చుకోవాలి. పైథాన్ ప్రోగ్రామ్మింగ్ వంటి నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్ నిర్మాణంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను, సాంకేతిక సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకోవాలి అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానంతోనే విద్యార్థులు నైపుణ్యాలు సాధించాలన్నారు.“ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు ప్రోగ్రామింగ్ భాషలపై పట్టు సాధించడం అత్యంత అవసరం. ముఖ్యంగా పైథాన్ వంటి ఆధునిక మరియు విస్తృతంగా ఉపయోగించే ప్రోగ్రామింగ్ భాషలో పునాది జ్ఞానం కలిగి ఉండటం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ప్రాయోగిక అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయ లక్ష్మి కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్, మరియు వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.